ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ**

**2వ అంతస్తు, హుడా హెర్మిటేజ్ ఆఫీస్ కాంప్లెక్స్, హిల్‌ఫోర్ట్ రోడ్, హైదరాబాద్**

సర్క్యులర్ నెం. 395/పిఎం(టి)/ఇజిఎస్/2012, తేది: 30.03.2012

విషయం:- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం-ఆంధ్రప్రదేశ్ - వికలాంగుల శ్రమ శక్తి సంఘాలకు ఉపాధిహామీ పనుల కేటాయింపు - విస్తృత మార్గదర్శకాలు- ఆదేశాలు - గురించి

నిర్దేశం :- 1) సర్క్యులర్ నెం. 1192/ఇజిఎస్/పిఎం(టి)/2010, తేదిః 6.9.2010
2) సర్క్యులర్ నెం. 1456/ఇజిఎస్/పిఎం(డి)/2010, తేదిః 6.1.2011
3) వర్క్‌షాప్ మినిట్స్ నెం. 1155/ఇజిఎస్/పిఎం(డి)/2011, తేది 10.2.12

---

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో వికలాంగుల శ్రమ శక్తి సంఘాల ద్వారా వికలాంగులకు పూర్తి భాగస్వామ్యం కల్పిస్తూ నిర్దేశం-1 మరియు 2లలో అనుమతించిన అన్ని రకాల పనులను వికలాంగుల శ్రమ శక్తి సంఘాలకు కేటాయించుటకు ఇప్పటికే వీలు కల్పించడమైనది. వికలాంగులకు పనుల గుర్తింపు కొరకు నిర్వహించిన వర్క్‌షాపునందు ప్రస్తుతం అనుమతించిన అన్ని పనులతోపాటు ఈ క్రింద తెలిపిన పనులను ఇతరులకు కేటాయించకుండా వికలాంగులకు మాత్రమే కేటాయించవలెనని నిర్ణయించడమైనది. ఈ పనులను మాత్రం వికలాంగుల శ్రమ శక్తి సంఘాలకు మాత్రమే కేటాయించడానికి వీలు కల్పిస్తూ సాఫ్ట్‌వేర్‌నందు పొందుపర్చనైనది.

1. రోడ్డు కిరువైపుల 2 మీ. వరకు వెడల్పు ఉన్న సర్కారు తుమ్మ (జూలిఫ్లోరా) ముళ్ల పొదల తొలగింపు – **వికలాంగులకు మాత్రమే**
2. రోడ్డు కిరువైపుల మొక్కలు నాటుట – **వికలాంగులకు మాత్రమే**
3. పాత పండ్ల తోటలలో నీటి నిల్వ కందకాలు త్రవ్వుట (శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు మినహాయించి – అనగా ఈ జిల్లాల్లో అందరూ చేయవచ్చు) – **వికలాంగులకు మాత్రమే**
4. ప్రభుత్వ సంస్థల్లో పండ్ల తోటల పెంపకం – **వికలాంగులకు మాత్రమే**
5. గుళకరాళ్ల కట్టలు (అనంతపురం జిల్లా మినహాయించి – అనగా ఈ జిల్లాల్లో అందరూ చేయవచ్చు) – **వికలాంగులకు మాత్రమే**

**పైన తెలిపిన పనులనే కాకుండా ఇజిఎస్‌లో అనుమతించిన మిగిలిన పనులను కూడా ఈ సంఘాలకు కేటాయించవచ్చు.**

పైన తెలిపిన పనులకు ఇప్పటికే అంచనాలు వేయనట్లయితే వాటికి అంచనాలను వేసి గ్రామసభ ఆమోదం, పరిపాలనా ఆమోదం తీసుకుని ఆ పనులను వికలాంగుల శ్రమ శక్తి సంఘాలకు కేటాయించవలెను.

ఒకవేళ పైన తెలిపిన పనుల్లో ఏ పనైనా ఇప్పటికే షెల్ఫ్‌లో ఉండి ఉంటే అట్టి పనులను వికలాంగుల శ్రమ శక్తి సంఘాలకు కేటాయించి పనులను పూర్తి చేయవలెను.

పైన తెలిపిన పనులనకు అంచనాలు తయారు చేయుటకు సాఫ్ట్‌వేర్ అవకాశం లేని జిల్లాలకు ఒక వారం రోజుల్లో సాఫ్ట్‌వేర్‌ను పంపించగలము.

పనులకు సంబంధించిన గ్రామసభ ఆమోదం, పరిపాలనా ఆమోదం, మెజర్‌మెంట్, చెక్ మెజర్‌మెంట్, పేమెంట్ సిస్టమ్స్ మరియు సంబంధిత ఇతర అనుమతులు ప్రస్తుతం అమలులో ఉన్న మార్గదర్శకాల ప్రకారమే పాటించవలెను.

పైన తెలిపిన మార్గదర్శకాల ప్రకారం అందరు ప్రాజెక్టు డైరెక్టర్లు డ్వామా క్షేత్రస్థాయి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చెస్తూ అన్ని వికలాంగుల శ్రమ శక్తి సంఘాలకు పనులు కల్పించేటట్లు తగిన చర్యలు చేపట్టవలెను.

**సం/- జి. జయలక్ష్మి,**
**కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ**

**<u>టు</u>**

కలెక్టర్లు/జిల్లా కార్యక్రమ సమన్వయకర్తలు – ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 22 జిల్లాలు
ప్రాజెక్టు డైరెక్టర్లు డ్వామా & జిల్లా అదనపు కార్యక్రమ సమన్వయకర్తలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 22 జిల్లాలు
ప్రాజెక్టు ఆఫీసర్లు, ఐటిడిఎ & జిల్లా అదనపు కార్యక్రమ సమన్వయకర్తలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10 జిల్లాలు
ఎంపిడిఒ & ప్రోగ్రాం అధికారులందరు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 22 జిల్లాలు
అందరు సహాయ పథక సంచాలకులు డ్వామా ఎంజిఎన్ఆర్ఇజిఎస్, 22 జిల్లాలు

**<u>సమాచారం నిమిత్తం:</u>**

అందరు అప్నా (డి) ప్రతినిధులు (స్వచ్ఛంద సంస్థలు) చర్య నిమిత్తం
అందరు అప్నా స్వచ్ఛంద సంస్థలు చర్య నిమిత్తం

ముఖ్య కార్య నిర్వహణాధికారి & జిల్లా పరిషత్, జిల్లా అదనపు కార్యక్రమ సమన్వయకర్తలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 22 జిల్లాలు (2 కాపీలు)
ప్రాజెక్టు డైరెక్టర్లు డిఆర్డిఎ & జిల్లా అదనపు కార్యక్రమ సమన్వయకర్తలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 22 జిల్లాలు
స్పెషల్ ఆఫీసర్లు అందరు, సిఆర్డి కార్యాలయం, హైదరాబాద్
కమీషనర్, పంచాయతీరాజ్ శాఖ, హైదరాబాద్.
కమీషనర్, గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్
కమీషనర్, అపార్డ్, హైదరాబాద్
సి.ఇ.ఒ. సెర్ప్, హైదరాబాద్ (15 కాపీలు – అందరు డైరెక్టర్లకు)
కమీషనర్, వికలాంగుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ (25 కాపీలు)
మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాద్.
సహాయ సంచాలకులు, వికలాంగుల సంక్షేమ శాఖ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 22 జిల్లాలు
శ్రీ రాయుడు, ఎస్.పి.ఎ., ఎన్.పి.ఎం, సెర్ప్, హైదరాబాద్

**ప్రతులు:**

ప్రిన్సిపల్ సెక్రెటరి, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్
ప్రిన్సిపల్ సెక్రెటరి, పంచాయతీరాజ్ శాఖ, హైదరాబాద్
ప్రిన్సిపల్ సెక్రెటరి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్.
శ్రీ రమేష్ కలగాటి, అదనపు ముఖ్య ప్రధాన అటవీ సంరక్షకులు, అటవీ శాఖ
డైరెక్టర్, హార్టీకల్చర్, హైదరాబాద్
వెబ్ మేనేజర్, సిఆర్డి కార్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపరచడానికి
శ్రీ రవి మద్రి, టిసిఎస్ గారికి
ప్రోగ్రాం మేనేజర్లు, ఇజిఎస్, సిఆర్డి కార్యాలయం

// ధృవీకరించడమైనది //

30/3/12

ప్రోగ్రాం మేనేజర్ (టెక్నికల్)